# చిట్టి కథ

- జెన్



## అందం

తల్లీ!
నువ్వు పుట్టుకతోనే
అందగత్తెవి.
ఆ విషయం నీతో
ఎవరూ చెప్పలేదంతే.
-నాన్న
(బాడీ షేమింగ్ కారణంగా
ఆత్మహత్యకు పాల్పడిన
టీనేజ్ అమ్మాయి
సమాధిపై శిలాక్షరాలు)



## కర్మ

'లివర్ బాగా పాడైపోయింది.
మీరు మద్యం తాగుతారా?'
అడిగాడు వైద్యుడు.
'లేదు సర్' నిజమే చెప్పాడు
ఆ లిక్కర్ కింగ్.
అయినా సరే.. కర్మ ఫాలోస్!

## స్టార్టప్ స్టార్



అతను
ఐడియాలతో
ప్రేమలో పడ్డాడు!
కాబట్టే,
'ఆంత్రప్రెన్యూర్'
అయ్యాడు

## తీపి-చేదు



'నా గతమంతా చేదే.
నీకు ప్రేమ తీపిని పంచలేను'
తిరస్కరించింది ఆమె.
'నాకు పుట్టుకతోనే
మధుమేహం.
చేదు కొత్త కాదు.
విల్ యు మ్యారీ మీ'
మరోసారి బతిమాలాడు.

## వారిలో..

మాది..
లవ్ ఎట్ ఫస్ట్ సైట్ కాదు.
బైక్ మీద తీసుకెళ్తున్నప్పుడు
నాన్నలో..
భోజనం వడ్డిస్తున్నప్పుడు
అమ్మలో..
గిఫ్ట్స్‌తో సర్‌ప్రైజ్ చేస్తున్నప్పుడు
అన్నయ్యలో..
అతణ్ని చూసేదాన్ని.

